క్లుప్తంగా

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా.. నేడు తటాకం ప్రమాణస్వీకారం



కీసర: కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ నూతన చైర్మన్‌గా తటాకం రమేష్ శర్మ నేడు(శుక్రవారం) ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఉదయం కీసరగుట్ట దేవాలయం వద్ద జరిగే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మల్లారెడ్డి విచ్చేయనున్నట్లు ఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు, దేవాలయ రినోవేషన్ కమిటీ సభ్యులు హాజరుకావాలని ఈఓ కోరారు.

మార్కెట్ పనులు ప్రారంభం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురంలో రూ.4 కోట్ల వ్యయంతో చేపడుతున్న వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం కమిషనర్ రామలింగం, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లతో పాటు కార్పొరేటర్లు, అధికారులు పాల్గొని పనులను పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి సహకారంతో 3 లక్షల జనాభ ఉన్న కార్పొరేషన్‌లో రూ.4 కోట్ల వ్యయంతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీఈ బాలమురళి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్, కార్పొరేటర్ ఏకే మురుగేష్, నాయకులు జిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

'సస్పెండ్ చేసే అధికారం మండల కమిటీకి లేదు'

మేడ్చల్: తనను సస్పెండ్ చేసే అధికారం మండల బీజేపీ కమిటీకి లేదని సస్పెన్షన్‌కు గురైన నాయకుడు రమేష్ అన్నాడు. నాయకులు పార్టీలో సీనియర్లను పట్టించుకోవడం లేదని, వారి వైఫల్యాలను ప్రశ్నిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని ఆయన నిలదీశారు. మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

శామీర్‌పేట: శామీర్‌పేట్ మండలంలోని మజీద్‌పూర్‌లో గురువారం బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సరసం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలని, పిల్లలు బాల కార్మికులుగా పనిచేయరాదన్నారు. బాల్యంలోనే సమాజం పట్ల స్పృహ కలిగి ఉండాలని, బాలబాలికల రక్షణ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి నెల గ్రామసభలో బాలబాలికల, మహిళల సమస్యలను చర్చించుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ కుమార్, రెవెన్యూ అధికారి బిక్షపతి, అంగన్‌వాడీ టీచర్ అనురాధ, కరుణ, లావణ్య, వీవో సత్యవతి, సుశీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం




సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కీసర: నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో సుమారు రూ.5 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్పానగర్ కాలనీ మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు కాలనీవాసులు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డితో పాటు సికింద్రాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని శిల్పానగర్‌కాలనీ సమీపంలో గల సుమారు 10 కాలనీలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు సుమారు 3 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ నాగారం ప్రధానరహదారి వరకు చేరుకుని ఆర్టీసీ బస్సులో ప్రయాణించాల్సి వస్తోందని, ఈ మేరకు ఆర్టీసీ అధికారులు శిల్పా వెంచర్ మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

పనుల్లో నాణ్యత లోపించొద్దు



పనులు పరిశీలిస్తున్న మాధవరెడ్డి, ఏఈ నరేశ్

ఘట్‌కేసర్: అదనపు తరగతి గదుల నిర్మాణపు పనుల్లో నాణ్యత లోపించొద్దని మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. 'మన ఊరు–మన బడి'లో భాగంగా మున్సిపల్ ఏఈ నరేశ్‌తో కలిసి మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో గల పాఠశాలలో అదనపు తరగతి గదుల పనులు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హైమావతి, కుమార్, పద్మ, నజీర్ పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్–2022లో భాగంగా గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీకి ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) సర్టిఫికెట్‌ను మున్సిపల్ కమిషనర్ స్వామికి జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలిసి అందజేస్తున్న పురపాలక శాఖ మంత్రి కేటీఆర్. – కీసర

స్వచ్ఛ సర్వేక్షన్‌లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి రెండో స్థానంలో నిలవడంలో గురువారం నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి కమిషనర్ రాములుకు అట్టి అవార్డును మున్సిపల్ డైరెక్టర్ సత్యనారాయణతో కలిసి అందజేస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్. చిత్రంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య తదితరులు. – మేడ్చల్





బహిరంగ మలవిసర్జన రహిత అవార్డు (ఓడీఎఫ్++) పోచారం మున్సిపాలిటీకి లభించింది. దీంతో గురువారం నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కమిషనర్ సురేష్‌కు అవార్డును అందజేస్తున్న పురపాలక శాఖ మంత్రి కేటీఆర్. – పోచారం

మరోసారి రోడ్డెక్కిన మేడ్చల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు

- చైర్ పర్సన్‌ను తొలగించాలని డిమాండ్
- బీఆర్ఎస్‌కు తోడైన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- కౌన్సిల్‌ను బహిష్కరించిన అధికార పార్టీకి చెందిన 16 మంది కౌన్సిలర్లు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ అధికార పార్టీలో నెలకొన్న సంక్షోభంలో అధికార బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు మరోసారి రోడ్డెక్కారు. గురువారం మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించగా 16 మంది కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు. ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి అంబేడ్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల గుడ్డలు కట్టుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. 'చైర్‌పర్సన్‌కు హఠావో.. మేడ్చల్ బచావో' అంటూ నినాదాలు చేసి అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అక్కడి నుంచి నుంచి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి గాంధీజీ విగ్రహం వద్ద బైటాయించి మౌన ప్రదర్శన చేశారు. అవినీతి చైర్‌పర్సన్‌ను గద్దె దించాలని డిమాండ్ చేస్తూ గంట పాటు మౌన ప్రదర్శన చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నిరసనలో వైస్‌చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు ఉమానాగరాజు, కృష్ణవేని రవిందర్‌రెడ్డి, అర్చన సందీప్‌గౌడ్, మానస శ్రవన్‌కుమార్, ప్రియాంక మధుకర్ యాదవ్, దేవరాజ్, మహేష్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణయాదవ్, సాటే మాధవి నరేందర్, కాంగ్రెస్ కౌన్సిలర్లు భవాని రాఘవేందర్‌గౌడ్, చారాజు తదితరులు ఉన్నారు.

ఉధృతమైన పోరాటం..

మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌ను గద్దెదించాలని డిమాండ్ చేస్తూ.. ఆమెను మంత్రి మల్లారెడ్డి పదవి నుంచి తొలగించాలని 16 మంది కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా మున్సిపల్ కార్యాలయంలో ధర్నాలు చేసి, అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా తాజా కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతుతో ఏకంగా జాతీయ రహదారిపై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేయడం మరోసారి టౌన్‌లో చర్చనీయాంశమైంది. మేడ్చల్ అధికార బీఆర్ఎస్ వర్గ విబేధాలు మరోసారి తారాస్థాయికి చేరాయి. కౌన్సిలర్లు రోడ్డెక్కి స్వపక్షంలో విపక్షంగా మారినా మంత్రి మల్లారెడ్డి నుంచి జిల్లా అధిష్టానం నుంచి ఎలాంటి ప్రకటనలు రాకపోవడం హాట్ టాపిక్‌గా మారింది.

కోరం లేక కౌన్సిల్ సమావేశం వాయిదా

మేడ్చల్ మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. 23 మంది కౌన్సిలర్లలో చైర్‌పర్సన్‌తో కలిసి ఐదుగురు మాత్రమే హాజరు కావడంతో సమావేశం వాయిదా పడింది. చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డిపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు అసమ్మతి బావుట ఎగురవేయడంతో 16 మంది సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన 10వ వార్డు సభ్యుడు శివకుమార్‌యాదవ్, 13వ వార్డుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన 2వ వార్డు సభ్యురాలు సరిత మల్లేష్‌గౌడ్, గిర్మాపూర్‌కు చెందిన లావణ్య హన్మంత్‌రెడ్డిలు నలుగురు కోఆప్షన్ సభ్యులు మాత్రామే హాజరు కావడంతో సమావేశంలో కోరం లేదని అధికారులు వాయిదా వేశారు.



నిరసన చేస్తున్న కౌన్సిలర్లు

నెలకు రూ.500 అదనపు భారం

- విద్యాలయాలకు రాకపోకలు సాగించడంలో విద్యార్థుల పాట్లు
- సమయానికి ఆర్డినరీ బస్సు రాక కాంబినేషన్ టికెట్టుతో మెట్రో బస్సులో ప్రయాణం
- బస్ పాస్ ఉన్నా.. అదనంగా రోజుకి రూ.20 పెట్టుకుంటున్న వైనం
- విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లు





మేడ్చల్ బస్టాండ్‌లో ఆర్డినరీ బస్సుల కోసం వేచి చూస్తున్న విద్యార్థులు

మేడ్చల్: ఆర్టీసీని లాభాల బాటలో నడపాలని ఆ సంస్థ చేయని ట్రిక్కులు లేవు. సంస్థ అవలంభిస్తున్న కొన్ని అనాలోచితన నిర్ణయాలతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. మేడ్చల్‌కు చెందిన వందల మంది విద్యార్థులు మేడ్చల్ నుంచి నగరం, నగర శివార్లకు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ బస్‌పాస్ ఉండటంతో ఆ పాస్‌తో విద్యార్థులు చదువుకునేందుకు కళాశాలలకు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. సాధారణంగా ఉదయం వేళల్లో విద్యార్థులకు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ప్రయాణ సమయం. నగరంకు గంట ప్రయాణం ఉండటంతో విద్యార్థులు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు మేడ్చల్ బస్టాండ్‌కు చేరుకుని తమ గమ్యస్థానాలకు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణం చేస్తున్నారు.

తల్లిదండ్రుల జేబుకు చిల్లు...

- ఆర్టీసీ అధికారులు తమ లాభాపేక్షతో విద్యార్థులు ప్రయాణాలు సాగించే ఉదయం వేళల్లో ఆర్డినరీ బస్సులు నడపడం లేదు.
- పది బస్సులు బస్టాండ్ నుంచి బయల్దేరితే అందులో 8 మెట్రో బస్సులు ఉండగా.. కేవలం రెండు ఆర్డినరీ బస్సులు మాత్రమే ఉంటున్నాయి.
- మెట్రో సర్వీసుల్లో విద్యార్థులు ప్రయాణించాలంటే వారి వద్ద ఉన్న పాసు చూపించి అదనంగా రూ.10 ఇస్తే కాంబినేషన్ టికెట్ తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పాడుతోంది. ఇలా విద్యార్థులకు నిత్యం పాస్ ఉన్నా అదనంగా రాను, పోను రూ.20 వెచ్చించాల్సి వస్తోంది. దీంతో తల్లిదండ్రుల జేబులకు చిల్లు పడుతోంది.
- అధికారులు విద్యార్థుల అవస్థలు దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ప్రయాణాలు సాగించే సమయాల్లో బస్ పాసులు చెల్లుబాటు అయ్యే ఆర్డినరీ సర్వీసులను నడపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

అదనంగా నెలకు రూ.500 పెట్టుకుంటున్నాం



ఉదయం, సాయంత్రం వేళల్లో తమ బస్ పాసులు చెల్లుబాటయ్యే ఆర్డినరీ సర్వీసులు లేకపోవడంతో మెట్రో బస్సుల్లో ప్రయాణం చేసి నిత్యం రూ.20తో కాంబినేషన్ టికెట్ తీసుకుంటున్నాం. నెలకు కాంబినేషన్ టికెట్‌కు రూ.500, బస్‌పాస్‌కు రూ.430 వెచ్చిస్తున్నాం. నెలకు ప్రయాణానికి మొత్తం రూ.930 ఖర్చు చేయాల్సి వస్తోంది. – లోహితాక్షి, మేడ్చల్

ఆర్డినరీ సర్వీసుల కోసం వేచి చూసినా ఫలితం లేదు



నిత్యం ఉదయం వేళల్లో మేడ్చల్ బస్టాండ్‌లో ఆర్డినరీ బస్సులు కనబడటం లేదు. బస్సులు ఉన్నా ఒక్క బస్సు ఫ్లాట్‌పాం మీదకు రావడం లేదు. మెట్రో బస్సు సర్వీసులు మాత్రం రెండు, మూడు ఉంటున్నాయి. ఆర్డినరీ బస్సు ఒక్కటే రావడంతో కిక్కిరిసి ప్రయాణం చేయాల్సి వస్తోంది. – మేరి అమూల్య, మేడ్చల్

సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళతాం



సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినా అధికారులు స్పందించడం లేదు. విద్యార్థులు ప్రమాణాలు సాగించే సమయాల్లో ఆర్డినరీ సర్వీసులు లేకపోవడంతో ప్రయాణం పిల్లలకు ఆర్థికంగా భారంగా మారింది. సమస్యను మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తాం. – విష్ణుచారి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి

దళితుల వార్డులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళితులు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీలో ఎస్సీ రిజర్వు వార్డులను అధికారులు, పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ అన్నాడు. ఈ మేరకు అన్ని పార్టీల దళిత నాయకులు, దళితులు కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లా డుతూ.. మేడ్చల్‌లో దళితుల వైకుంఠ ధామాల్లో కనీస వసతులు కల్పించడం లేదని, అభివృద్ధి పేరుతో నిధులు కాజేస్తున్నారని ఆరోపించారు. దళిత రిజర్వు వార్డులకు వచ్చిన నిధులను ఇతర వార్డులకు ఖర్చు చేస్తూ దళిత వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదన్నారు. ఎస్సీ వార్డుల్లో ప్రజలు సమస్యలతో సతమతమాడుతున్నా కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వివక్ష వీడి దళిత వార్డులను అభివృద్ధి చేయాల ని డిమాండ్ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ దీపికానర్సింహా రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల దళిత నాయకులు సూర్యం, రాజు, మల్లేష్, శ్యాం, బాబు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో నూతన సబ్ పోస్టాఫీస్ ప్రారంభం




సబ్ పోస్టాఫీస్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ వై.నరేష్ అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్ కార్యాలయాన్ని ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీతాగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్టాఫీస్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు, రికరింగ్ డిపాజిట్ ఖాతాలు, సుకన్య సమృద్ధి ఖాతాలు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు, జాతీయ పొదుపు పథకం సర్టిఫికెట్లు వంటి అన్ని సేవలను అందించడంతో పాటు వృద్ధులకు ఆసరా పించన్ల పంపిణీ కూడా ఇక్కడ నుంచే చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం చైర్‌పర్సన్ తన సొంత నిధులు రూ.10 వేలతో సుమారు 50 మంది నిరుపేద చిన్నారులకు సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఖాతా తెరుచుటకు సహాయం చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నానునాయక్, సుజాత, కొత్తహేమలత, వెంకటేష్, పావనిరెడ్డి, నర్సింహా రెడ్డి, రమేష్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్, హరిగౌడ్, భాస్కర్‌గౌడ్, కాజామియా, తపాలా శాఖ అధికారులు శ్రీనివాస్‌నాయక్, నర్సింహా రావు, వీరయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలన

ఘట్‌కేసర్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి గురువారం సందర్శించి రోగులకు అందుతున్న వైద్యం, మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

భర్త వేధింపులతో మహిళ ఆత్మహత్య



మంజుల

జవహర్‌నగర్: భర్త వేధింపులు తాళలేక మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గురువారం చోటు చేసుకుంది. సీఐ చంద్రశేఖర్ వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా దర్పనపల్లి మండలం దమ్మన్నపేట్ తండాకు చెందిన మాలోత్ మంజుల(24)ను సిరిసిల్లా జిల్లాకు చెందిన మాలోత్ ప్రసాద్‌తో 2021 జనవరి 8న వివాహం జరిగింది. పెళ్లిలో రూ.10లక్షల నగదు, ప్లాట్, 8 తులాల బంగారాన్ని కట్నంగా అందజేశారు. ఉపాధి కోసం హకీంపేట్‌కు వలస వచ్చిన ప్రసాద్, అతడి భార్య, 15 నెలల కుమారుడితో కలిసి జీవిస్తున్నారు. గత కొంత కాలంగా ప్రసాద్‌కు స్వప్న అనే మహిళతో పరిచయం ఏర్పడింది. భార్య, కుమారున్ని పట్టించుకోకుండా ప్రసాద్ తిరుగుతున్నాడు. కుల పెద్దలకు ఫిర్యాదు చేసినా ప్రసాద్ ప్రవర్తనలో మార్పు రాలేదు. అంతేకాకుండా మంజులను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన మంజుల ఇంట్లో ఫ్యాన్ రాడ్డుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీకి తరలించి మంజుల తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

మేడ్చల్: పురుగుల మందు తాగి పట్టణంలోని ఓ లాడ్జిలో నగరానికి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరానికి చెందిన బాలకృష్ణ(50) బుధవారం సాయంత్రం మేడ్చల్‌కు వచ్చి ఆర్ఆర్ లాడ్జిలోకి దిగాడు. గురువారం మధ్యాహ్నం వరకు కనిపించిన బాలకృష్ణ ఆ తరువాత గదిలోనే ఉండి పోయాడు. చెక్ అవుట్ సమయం గడిచినా బాలకృష్ణ గది నుంచి రాకపోవడంతో సిబ్బంది వెళ్లి చూడగా ఆయన మరణించి ఉన్నాడు. గదిలో పురుగుల మందు లభించింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆయన లేఖ రాసి ఉంచాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలంకు చేరుకుని వివరాలు సేకరించి మృతదేహంను మార్చురీకి తరలించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి తాళాలు పగుల గొట్టి చోరీ

మేడ్చల్: పట్టణంలోని కేఎల్ఆర్ కాలనీలో తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో దుండగులు చోరీలకు పాల్పడ్డారు. కేఎల్ఆర్ కాలనీలో రావల్‌కోల్ గ్రామానికి చెందిన మల్లేష్ అద్దెకు నివాసముంటున్నాడు. బుధవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి గ్రామానికి వెళ్లాడు. తాళం వేసి ఉండటంతో దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టికి చోరికి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న మొత్తం 8 తులాల విలువ చేసే బంగారు లాంగ్ చైన్, చెవి కమ్మలు దోచుకెళ్లారు. పక్కనే ఉన్న ఇళ్లల్లో తాళాలు పగుల గొట్టి చోరికి పాల్పడ్డ వారికి పెద్దగా ఏమీ లభించకపోవడంతో పరారీ అయ్యారు. మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలాలను పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీఐ విద్యార్థులు మరింత పరిజ్ఞానం పెంచుకోవాలి



అవగాహన సదస్సులో సూచనలిస్తున్న ప్రభాకర్

మేడ్చల్: ఐటీఐ పూర్తి చేసిన తర్వాత వ్యాపారాలు, ఉద్యోగాల్లో విద్యార్థులు మరింత రాణించాలంటే తమ పరిజ్ఞానాన్ని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఉందని ప్రభాకర్ ఇన్నోవేటివ్ స్కిల్ ఎంటర్‌ప్రైజెస్ ట్రస్టు చీఫ్ ట్రైనర్ విజయ్‌భాస్కర్ అన్నారు. మేడ్చల్ ఐటీఐలో ట్రస్ట్ ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరోనా సమయంలో నైపుణ్యం గల కార్మికులు వారి సొంత రాష్ట్రాలకు వెళ్లిపోయారని, దీంతో స్థానికంగా కొరత ఏర్పడిందన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యం పెంచుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని, తెలంగాణ ఓవర్‌సీస్ కార్పొరేషన్ ద్వారా విదేశాలకు వెళ్లే అవకాశాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, గురునానక్ కళాశాల ప్రొఫెసర్ భూషణ్‌రావు, ట్రస్టు కార్యదర్శి శీలం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

భూములు కాపాడుతానంటూ రూ.13 లక్షలు టోకరా

- నిందితుడిపై పంజగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు

జవహర్‌నగర్: మీ భూమి మీకు ఇప్పిస్తాం ఆ స్థలంలో ఎటువంటి ప్రభుత్వ నిర్మాణాలు జరగనీయకుండా చూసుకుంటామని ఓ వ్యక్తి మాటలు నమ్మి ఏకంగా రూ.13 లక్షలు ఇచ్చేశారు. తీరా ఆ మాటలు ఉత్తివని తాము మోసపోయామని తెలుసుకుని బాధితులు పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జవహర్‌నగర్‌లోని సర్వే నం.613, 614లలో దాదాపు 70 మంది నిరుపేదలు 2007 సంవత్సరంలో నోటరీల ద్వారా భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిలో మూడేళ్ల క్రితం ప్రభుత్వం కూరగాయల మార్కెట్‌కు కేటాయించింది. నాకు మంత్రి కేటీఆర్‌తో పాటు ఇంకా పెద్దవాళ్లు తెలుసునని మీ స్థలం మీకు దక్కేలా చేస్తానని సీతాఫల్‌మండికి చెందిన సిర రాజుగుప్తా నమ్మబలికాడు. దీంతో జవహర్‌నగర్‌కు చెందిన కన్నెమైన నర్సింహాతో పాటు పలువురు బాధితులు అతడికి రూ.20 లక్షలకు డీల్ మాట్లాడుకుని అందులో రూ.5లక్షల చెక్కుతో పాటు రూ.8 లక్షల నగదును నర్సింహ పంజగుట్ట పరిధిలో సిర రాజుగుప్తాకు అందించాడు. ఆ తర్వాత రోజులు గడిచినా మార్కెట్ పనులు మాత్రం ఆగలేదు. వారి స్థలంలో పూర్తిస్థాయిలో కూరగాయల షెడ్డులను వేయడంతో విషయం తెలుసుకున్న బాధితులు రాజుగుప్తాను అడిగానా పట్టించుకోకుండా తిరుగుతున్నాడు. దీంతో ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుమార్లు అతడిని అడిగినా పట్టించుకోకపోవడంతో రెండు నెలల క్రితం పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో రాజుపై బాధితుడు నర్సింహ ఫిర్యాదు చేశాడు.

కేసు వాపస్ తీసుకోవాలంటూ ఒత్తిడి..! భూమిని కాపాడుతానని చెప్పి రూ.13 లక్షలు తీసుకున్న రాజుగుప్తా తిరిగి బాధితులకు ఇవ్వకపోవడంతో పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో 2022 అక్టోబర్ 15న బాధితుడు నర్సింహ ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బాధితుడిని పిలిచి ఇరువురికి రాజీ కుదుర్చే ప్రయత్నం చేశాడని, తీసుకున్న డబ్బులు ఇవ్వడానికి మరో 3 మాసాలు సమయం కావాలని రాజుగుప్తా కోరడంతో ఫిర్యాదుదారు నర్సింహను అందుకు ఒప్పుకోవాలని ఒత్తిడి చేశారని బాధితుడు వాపోయాడు. ఈ విషయంలో ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

క్లుప్తంగా

కీసరగుట్ట ఆలయ చైర్మన్‌గా.. నేడు తటాకం ప్రమాణస్వీకారం



కీసర: కీసరగుట్ట శ్రీభవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఆలయ నూతన చైర్మన్‌గా తటాకం రమేష్ శర్మ నేడు(శుక్రవారం) ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఉదయం కీసరగుట్ట దేవాలయం వద్ద జరిగే ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి మల్లారెడ్డి విచ్చేయనున్నట్లు ఈఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి ఫౌండర్ ఫ్యామిలీ సభ్యులు, దేవాలయ రినోవేషన్ కమిటీ సభ్యులు హాజరుకావాలని ఈఓ కోరారు.

మార్కెట్ పనులు ప్రారంభం

జవహర్‌నగర్: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధిలోని చెన్నాపురంలో రూ.4 కోట్ల వ్యయంతో చేపడుతున్న వెజ్‌నాన్‌వెజ్ మార్కెట్ పనులు ప్రారంభమయ్యాయి. గురువారం కమిషనర్ రామలింగం, మేయర్ మేకల కావ్య, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్‌లతో పాటు కార్పొ రేటర్లు, అధికారులు పాల్గొని పనులను పర్యవేక్షించారు. వారు మాట్లాడుతూ.. మంత్రి మల్లారెడ్డి సహకారంతో 3 లక్షల జనాభ ఉన్న కార్పొరేషన్‌లో రూ.4 కోట్ల వ్యయంతో వెజ్, నాన్‌వెజ్ మార్కెట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీఈ బాలమురళి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథ్, కార్పొరేటర్ ఏకే మురుగేష్, నాయకులు జిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

'సస్పెండ్ చేసే అధికారం మండల కమిటీకి లేదు'

మేడ్చల్: తనను సస్పెండ్ చేసే అధికారం మండల బీజేపీ కమిటీకి లేదని సస్పెన్షన్‌కు గురైన నాయకుడు రమేష్ అన్నాడు. నాయకులు పార్టీలో సీనియర్లను పట్టించుకోవడం లేదని, వారి వైఫల్యాలను ప్రశ్నిస్తే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని ఆయన నిలదీశారు. మండల పార్టీ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పార్టీని భ్రష్టు పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు.

బడీడు పిల్లలు బడిలో ఉండాలి

శామీర్‌పేట: శామీర్‌పేట్ మండలంలోని మజీద్‌పూర్‌లో గురువారం బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ సరసం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. బడిఈడు పిల్లలు బడిలో ఉండాలని, పిల్లలు బాల కార్మికులుగా పనిచేయరాదన్నారు. బాల్యంలోనే సమాజం పట్ల స్పృహ కలిగి ఉండాలని, బాలబాలికల రక్షణ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ప్రతి నెల గ్రామసభలో బాలబాలికల, మహిళల సమస్యలను చర్చించుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా బాలల పరిరక్షణ సభ్యులు శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ కుమార్, రెవెన్యూ అధికారి బిక్షపతి, అంగన్‌వాడీ టీచర్ అనురాధ, కరుణ, లావణ్య, వీవో సత్యవతి, సుశీల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం




సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

కీసర: నాగారం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో సుమారు రూ.5 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డును ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్, కౌన్సిలర్ లావణ్య శ్రీనివాస్, కౌకుట్ల అనంతరెడ్డి పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని శిల్పానగర్ కాలనీ మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ గురువారం కౌన్సిలర్ అన్నంరాజు లావణ్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు కాలనీ వాసులు మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డితో పాటు సికింద్రాబాద్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని శిల్పానగర్‌కాలనీ సమీపంలో గల సుమారు 10 కాలనీలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు సుమారు 3 కిలోమీటర్ల మేర నడుచుకుంటూ నాగారం ప్రధానరహదారి వరకు చేరుకుని ఆర్టీసీ బస్సులో ప్రయాణించాల్సి వస్తోందని, ఈ మేరకు ఆర్టీసీ అధికారులు శిల్పా వెంచర్ మీదుగా ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

పనుల్లో నాణ్యత లోపించొద్దు



పనులు పరిశీలిస్తున్న మాధవరెడ్డి, ఏఈ నరేశ్

ఘట్‌కేసర్: అదనపు తరగతి గదుల నిర్మాణపు పనుల్లో నాణ్యత లోపించొద్దని మున్సిపల్ వైస్ చైర్మన్ మాధవరెడ్డి అన్నారు. 'మన ఊరు–మన బడి'లో భాగంగా మున్సిపల్ ఏఈ నరేశ్‌తో కలిసి మున్సిపాలిటీలోని తొమ్మిదో వార్డులో గల పాఠశాలలో అదనపు తరగతి గదుల పనులు గురువారం పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హైమావతి, కుమార్, పద్మ, నజీర్ పాల్గొన్నారు.



స్వచ్ఛ సర్వేక్షన్–2022లో భాగంగా గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీకి ఓపెన్ డెఫికేషన్ ఫ్రి (ఓడీఎఫ్) సర్టిఫికెట్‌ను మున్సిపల్ కమిషనర్ స్వామికి జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్యతో కలిసి అందజేస్తున్న పురపాలక శాఖ మంత్రి కేటీఆర్. – కీసర

స్వచ్ఛ సర్వేక్షన్‌లో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీకి రెండో స్థానంలో నిలవడంలో గురువారం నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి కమిషనర్ రాములుకు అట్టి అవార్డును మున్సిపల్ డైరెక్టర్ సత్యనారాయణతో కలిసి అందజేస్తున్న మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్. చిత్రంలో అడిషనల్ కలెక్టర్ అభిషేక్ అగస్త్య తదితరులు. – మేడ్చల్





బహిరంగ మలవిసర్జన రహిత అవార్డు (ఓడీఎఫ్++) పోచారం మున్సిపాలిటీకి లభించింది. దీంతో గురువారం నగరంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కమిషనర్ సురేష్‌కు అవార్డును అందజేస్తున్న పురపాలక శాఖ మంత్రి కేటీఆర్. – పోచారం

నెలకు రూ.500 అదనపు భారం

- విద్యాలయాలకు రాకపోకలు సాగించడంలో విద్యార్థుల పాట్లు
- సమయానికి ఆర్డినరీ బస్సు రాక కాంబినేషన్ టికెట్టుతో మెట్రో బస్సులో ప్రయాణం
- బస్ పాస్ ఉన్నా.. అదనంగా రోజుకి రూ.20 పెట్టుకుంటున్న వైనం
- విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లు





మేడ్చల్ బస్టాండ్‌లో ఆర్డినరీ బస్సుల కోసం వేచి చూస్తున్న విద్యార్థులు

మేడ్చల్: ఆర్టీసీని లాభాల బాటలో నడపాలని ఆ సంస్థ చేయని ట్రిక్కులు లేవు. సంస్థ అవలంబిస్తున్న కొన్ని అనాలోచితన నిర్ణయాలతో విద్యార్థుల తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పడుతున్నాయి. మేడ్చల్‌కు చెందిన వందల మంది విద్యార్థులు మేడ్చల్ నుంచి నగరం, నగర శివార్లకు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ బస్‌పాస్ ఉండటంతో ఆ పాస్‌తో విద్యార్థులు చదువుకునేందుకు కళాశాలలకు నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారు. సాధారణంగా ఉదయం వేళల్లో విద్యార్థులకు ఉదయం 7 నుంచి 9 గంటల వరకు ప్రయాణ సమయం. నగరంకు గంట ప్రయాణం ఉండటంతో విద్యార్థులు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు మేడ్చల్ బస్టాండ్‌కు చేరుకుని తమ గమ్యస్థానాలకు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణం చేస్తున్నారు.

తల్లిదండ్రుల జేబుకు చిల్లు...

- ఆర్టీసీ అధికారులు తమ లాభాపేక్షతో విద్యార్థులు ప్రయాణాలు సాగించే ఉదయం వేళల్లో ఆర్డినరీ బస్సులు నడపడం లేదు.
- పది బస్సులు బస్టాండ్ నుంచి బయల్దేరితే అందులో 8 మెట్రో బస్సులు ఉండగా.. కేవలం రెండు ఆర్డినరీ బస్సులు మాత్రమే ఉంటున్నాయి.
- మెట్రో సర్వీసుల్లో విద్యార్థులు ప్రయాణించాలంటే వారి వద్ద ఉన్న పాసు చూపించి అదనంగా రూ.10 ఇస్తే కాంబినేషన్ టికెట్ తీసుకోవాల్సిన దుస్థితి ఏర్పాడుతోంది. ఇలా విద్యార్థులకు నిత్యం పాస్ ఉన్నా అదనంగా రాను, పోను రూ.20 వెచ్చించాల్సి వస్తోంది. దీంతో తల్లిదండ్రుల జేబులకు చిల్లు పడుతోంది.
- అధికారులు విద్యార్థుల అవస్థలు దృష్టిలో ఉంచుకుని విద్యార్థుల ప్రయాణాలు సాగించే సమయాల్లో బస్ పాసులు చెల్లుబాటు అయ్యే ఆర్డినరీ సర్వీసులను నడపాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

అదనంగా నెలకు రూ.500 పెట్టుకుంటున్నాం



ఉదయం, సాయంత్రం వేళల్లో తమ బస్ పాసులు చెల్లుబాటయ్యే ఆర్డినరీ సర్వీసులు లేకపోవడంతో మెట్రో బస్సుల్లో ప్రయాణం చేసి నిత్యం రూ.20తో కాంబినేషన్ టికెట్ తీసుకుంటున్నాం. నెలకు కాంబినేషన్ టికెట్‌కు రూ.500, బస్‌పాస్‌కు రూ.430 వెచ్చిస్తున్నాం. నెలకు ప్రయాణానికి మొత్తం రూ.930 ఖర్చు చేయాల్సి వస్తోంది. – లోహితాక్షి, మేడ్చల్

ఆర్డినరీ సర్వీసుల కోసం వేచి చూసినా ఫలితం లేదు



నిత్యం ఉదయం వేళల్లో మేడ్చల్ బస్టాండ్‌లో ఆర్డినరీ బస్సులు కనబడటం లేదు. బస్సులు ఉన్నా ఒక్క బస్సు ఫ్లాట్‌ఫాం మీదకు రావడం లేదు. మెట్రో బస్సు సర్వీసులు మాత్రం రెండు, మూడు ఉంటున్నాయి. ఆర్డినరీ బస్సు ఒక్కటే రావడంతో కిక్కిరిసి ప్రయాణం చేయాల్సి వస్తోంది. – మేరి అమూల్య, మేడ్చల్

సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళతాం



సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినా అధికారులు స్పందించడం లేదు. విద్యార్థులు ప్రమాణాలు సాగించే సమయాల్లో ఆర్డినరీ సర్వీసులు లేకపోవడంతో ప్రయాణం పిల్లలకు ఆర్థికంగా భారంగా మారింది. సమస్యను మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేస్తాం. – విష్ణుచారి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి

మరోసారి రోడ్డెక్కిన మేడ్చల్ బీఆర్ఎస్ కౌన్సిలర్లు

- చైర్ పర్సన్‌ను తొలగించాలని డిమాండ్
- బీఆర్ఎస్‌కు తోడైన కాంగ్రెస్ కౌన్సిలర్లు
- కౌన్సిల్‌ను బహిష్కరించిన అధికార పార్టీకి చెందిన 16 మంది కౌన్సిలర్లు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీ అధికార పార్టీలో నెలకొన్న సంక్షోభంలో అధికార బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లు మరోసారి రోడ్డెక్కారు. గురువారం మేడ్చల్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించగా 16 మంది కౌన్సిల్ సమావేశాన్ని బహిష్కరించారు. ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి అంబేడ్కర్ విగ్రహం వద్ద నోటికి నల్ల గుడ్డలు కట్టుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. 'చైర్‌పర్సన్‌కు హఠావో.. మేడ్చల్ బచావో' అంటూ నినాదాలు చేసి అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అక్కడి నుంచి నుంచి మున్సిపల్ కార్యాలయానికి వెళ్లి గాంధీజీ విగ్రహం వద్ద బైటాయించి మౌన ప్రదర్శన చేశారు. అవినీతి చైర్‌పర్సన్‌ను గద్దె దించాలని డిమాండ్ చేస్తూ గంటపాటు మౌన ప్రదర్శన చేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నిరసనలో వైస్‌చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు ఉమానాగరాజు, కృష్ణవేణి రవిందర్‌రెడ్డి, అర్చన సందీప్‌గౌడ్, మానస శ్రవన్‌కుమార్, ప్రియాంక మధుకర్ యాదవ్, దేవరాజ్, మహేష్, గణేష్, శ్రీనివాస్‌రెడ్డి, హరికృష్ణయాదవ్, సాటే మాధవి నరేందర్, కాంగ్రెస్ కౌన్సిలర్లు భవాని రాఘవేందర్‌గౌడ్, చారాజు తదితరులు ఉన్నారు.

ఉధృతమైన పోరాటం..

మేడ్చల్ మున్సిపల్ చైర్‌పర్సన్‌ను గద్దెదించాలని డిమాండ్ చేస్తూ.. ఆమెను మంత్రి మల్లారెడ్డి పదవి నుంచి తొలగించాలని 16 మంది కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా మున్సిపల్ కార్యాలయంలో ధర్నాలు చేసి, అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా తాజా కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతుతో ఏకంగా జాతీయ రహదారిపై ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన చేయడం మరోసారి టౌన్‌లో చర్చనీయాంశమైంది. మేడ్చల్ అధికార బీఆర్ఎస్ వర్గ విభేదాలు మరోసారి తారాస్థాయికి చేరాయి. కౌన్సిలర్లు రోడ్డెక్కి స్వపక్షంలో విపక్షంగా మారినా మంత్రి మల్లారెడ్డి నుంచి జిల్లా అధిష్టానం నుంచి ఎలాంటి ప్రకటనలు రాకపోవడం హాట్ టాపిక్‌గా మారింది.

కోరం లేక కౌన్సిల్ సమావేశం వాయిదా

మేడ్చల్ మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశం కోరం లేక వాయిదా పడింది. 23 మంది కౌన్సిలర్లలో చైర్‌పర్సన్‌తో కలిసి ఐదుగురు మాత్రమే హాజరు కావడంతో సమావేశం వాయిదా పడింది. చైర్‌పర్సన్ దీపిక నర్సింహారెడ్డిపై బీఆర్ఎస్ కౌన్సిలర్లు అసమ్మతి బావుట ఎగురవేయడంతో 16 మంది సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన 10వ వార్డు సభ్యుడు శివకుమార్‌యాదవ్, 13వ వార్డుకు చెందిన శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్‌కు చెందిన 2వ వార్డు సభ్యురాలు సరిత మల్లేష్‌గౌడ్, గిర్మాపూర్‌కు చెందిన లావణ్య హన్మంత్‌రెడ్డిలు నలుగురు కోఆప్షన్ సభ్యులు మాత్రామే హాజరు కావడంతో సమావేశంలో కోరం లేదని అధికారులు వాయిదా వేశారు.



నిరసన చేస్తున్న కౌన్సిలర్లు

దళితుల వార్డులపై నిర్లక్ష్యం వహిస్తున్నారని ధర్నా



మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న దళితులు

మేడ్చల్: మేడ్చల్ మున్సిపాలిటీలో ఎస్సీ రిజర్వు వార్డులను అధికారులు, పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మార్కె ట్ కమిటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ అన్నాడు. ఈ మేరకు అన్ని పార్టీల దళిత నాయకులు, దళితులు కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లా డుతూ.. మేడ్చల్‌లో దళితుల వైకుంఠ ధామాల్లో కనీస వసతులు కల్పించడం లేదని, అభివృద్ధి పేరుతో నిధులు కాజేస్తున్నారని ఆరోపించారు. దళిత రిజర్వు వార్డులకు వచ్చిన నిధులను ఇతర వార్డులకు ఖర్చు చేస్తూ దళిత వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి చేయడం లేదన్నారు. ఎస్సీ వార్డుల్లో ప్రజలు సమస్యలతో సతమతమాడుతున్నా కనీసం పట్టించుకోవడం లేదని విమర్శించారు. వివక్ష వీడి దళిత వార్డులను అభివృద్ధి చేయాల ని డిమాండ్ చేశారు. అనంతరం చైర్‌పర్సన్ దీపికానర్సింహా రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో వివిధ పార్టీల దళిత నాయకులు సూర్యం, రాజు, మల్లేష్, శ్యాం, బాబు పాల్గొన్నారు.

దమ్మాయిగూడలో నూతన సబ్ పోస్టాఫీస్ ప్రారంభం



సబ్ పోస్టాఫీస్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కీసర: దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సికింద్రాబాద్ డివిజన్ సీనియర్ పోస్టాఫీస్ సూపరింటెండెంట్ వై.నరేష్ అన్నారు. గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ పోస్టాఫీస్ కార్యాలయాన్ని ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ ప్రణీతాగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోస్టాఫీస్‌లో సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు, రికరింగ్ డిపాజిట్ ఖాతాలు, సుకన్య సమృద్ధి ఖాతాలు, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు, జాతీయ పొదుపు పథకం సర్టిఫికెట్లు వంటి అన్ని సేవలను అందించడంతో పాటు వృద్ధులకు ఆసరా పింఛన్ల పంపిణీ కూడా ఇక్కడ నుంచే చేపట్టడం జరుగుతుందన్నారు. అనంతరం చైర్‌పర్సన్ తన సొంత నిధులు రూ.10 వేలతో సుమారు 50 మంది నిరుపేద చిన్నారులకు సుకన్య సమృద్ధి యోజన పథకం ద్వారా ఖాతా తెరుచుటకు సహాయం చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, నానునాయక్, సుజాత, కొత్తహేమలత, వెంకటేష్, పావనిరెడ్డి, నర్సింహా రెడ్డి, రమేష్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్, హరిగౌడ్, భాస్కర్‌గౌడ్, కాజామియా, తపాలా శాఖ అధికారులు శ్రీనివాస్‌నాయక్, నర్సింహా రావు, వీరయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ విద్యార్థులు మరింత పరిజ్ఞానం పెంచుకోవాలి



అవగాహన సదస్సులో సూచనలిస్తున్న ప్రభాకర్

మేడ్చల్: ఐటీఐ పూర్తి చేసిన తర్వాత వ్యాపారాలు, ఉద్యోగాల్లో విద్యార్థులు మరింత రాణించాలంటే తమ పరిజ్ఞానాన్ని మరింతగా పెంచుకోవాల్సిన అవసరం ఉందని ప్రభాకర్ ఇన్నోవేటివ్ స్కిల్ ఎంటర్‌ప్రైజెస్ ట్రస్టు చీఫ్ ట్రైనర్ విజయ్‌భాస్కర్ అన్నారు. మేడ్చల్ ఐటీఐలో ట్రస్ట్ ఆధ్వర్యంలో నైపుణ్య అభివృద్ధిపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కరోనా సమయంలో నైపుణ్యం గల కార్మికులు వారి సొంత రాష్ట్రాలకు వెళ్లిపోయారని, దీంతో స్థానికంగా కొరత ఏర్పడిందన్నారు. విద్యార్థులు తమ నైపుణ్యం పెంచుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని, తెలంగాణ ఓవర్‌సిస్ కార్పొరేషన్ ద్వారా విదేశాలకు వెళ్లే అవకాశాలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శైలజ, గురునానక్ కళాశాల ప్రొఫెసర్ భూషణ్‌రావు, ట్రస్టు కార్యదర్శి శీలం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రి పరిశీలన

ఘట్‌కేసర్: పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి గురువారం సందర్శించి రోగులకు అందుతున్న వైద్యం, మరుగుదొడ్లను పరిశీలించారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

భర్త వేధింపులతో మహిళ ఆత్మహత్య



మంజుల

జవహర్‌నగర్: భర్త వేధింపులు తాళలేక మహిళ ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని గురువారం చోటు చేసుకుంది. సీఐ చంద్రశేఖర్ వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా దర్పనపల్లి మండలం దమ్మన్నపేట్ తండాకు చెందిన మాలోత్ మంజుల(24)ను సిరిసిల్లా జిల్లాకు చెందిన మాలోత్ ప్రసాద్‌తో 2021 జనవరి 8న వివాహం జరిగింది. పెళ్లిలో రూ.10లక్షల నగదు, ప్లాట్, 8 తులాల బంగారాన్ని కట్నంగా అందజేశారు. ఉపాధి కోసం హకీంపేట్‌కు వలస వచ్చిన ప్రసాద్, అతడి భార్య, 15 నెలల కుమారుడితో కలిసి జీవిస్తున్నారు. గత కొంత కాలంగా ప్రసాద్‌కు స్వప్న అనే మహిళతో పరిచయం ఏర్పడింది. భార్య, కుమారున్ని పట్టించుకోకుండా ప్రసాద్ తిరుగుతున్నాడు. కుల పెద్దలకు ఫిర్యాదు చేసినా ప్రసాద్ ప్రవర్తనలో మార్పు రాలేదు. అంతేకాకుండా మంజులను మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో మనస్తాపానికి గురైన మంజుల ఇంట్లో ఫ్యాన్ రాడ్డుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీకి తరలించి మంజుల తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

లాడ్జిలో వ్యక్తి ఆత్మహత్య

మేడ్చల్: పురుగుల మందు తాగి పట్టణంలోని ఓ లాడ్జిలో నగరానికి చెందిన వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నగరానికి చెందిన బాలకృష్ణ(50) బుధవారం సాయంత్రం మేడ్చల్‌కు వచ్చి ఆర్ఆర్ లాడ్జిలోకి దిగాడు. గురువారం మధ్యాహ్నం వరకు కనిపించిన బాలకృష్ణ ఆ తరువాత గదిలోనే ఉండి పోయాడు. చెక్ అవుట్ సమయం గడిచినా బాలకృష్ణ గది నుంచి రాకపోవడంతో సిబ్బంది వెళ్లి చూడగా ఆయన మరణించి ఉన్నాడు. గదిలో పురుగుల మందు లభించింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆయన లేఖ రాసి ఉంచాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలంకు చేరుకుని వివరాలు సేకరించి మృతదేహంను మార్చురీకి తరలించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇంటి తాళాలు పగుల గొట్టి చోరీ

మేడ్చల్: పట్టణంలోని కేఎల్ఆర్ కాలనీలో తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో దుండగులు చోరీలకు పాల్పడ్డారు. కేఎల్ఆర్ కాలనీలో రావల్‌కోల్ గ్రామానికి చెందిన మల్లేష్ అద్దెకు నివాసముంటున్నాడు. బుధవారం రాత్రి ఇంటికి తాళాలు వేసి గ్రామానికి వెళ్లాడు. తాళం వేసి ఉండటంతో దొంగలు ఇంటి తాళాలు పగులగొట్టికి చోరికి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న మొత్తం 8 తులాల విలువ చేసే బంగారు లాంగ్ చైన్, చెవి కమ్మలు దోచుకెళ్లారు. పక్కనే ఉన్న ఇళ్లల్లో తాళాలు పగుల గొట్టి చోరికి పాల్పడ్డ వారికి పెద్దగా ఏమీ లభించకపోవడంతో పరారీ అయ్యారు. మేడ్చల్ పోలీసులు ఘటనా స్థలాలను పరిశీలించి వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

భూములు కాపాడుతానంటూ రూ.13 లక్షలు టోకరా

- నిందితుడిపై పంజగుట్ట పీఎస్‌లో ఫిర్యాదు.. కేసు నమోదు

జవహర్‌నగర్: మీ భూమి మీకు ఇప్పిస్తాం ఆ స్థలంలో ఎటువంటి ప్రభుత్వ నిర్మాణాలు జరగనీయకుండా చూసుకుంటామని ఓ వ్యక్తి మాటలు నమ్మి ఏకంగా రూ.13 లక్షలు ఇచ్చేశారు. తీరా ఆ మాటలు ఉత్తివని తాము మోసపోయామని తెలుసుకుని బాధితులు పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జవహర్‌నగర్‌లోని సర్వే నం.613, 614లలో దాదాపు 70 మంది నిరుపేదలు 2007 సంవత్సరంలో నోటరీల ద్వారా భూమిని కొనుగోలు చేశారు. ఆ భూమిలో మూడేళ్ల క్రితం ప్రభుత్వం కూరగాయల మార్కెట్‌కు కేటాయించింది. నాకు మంత్రి కేటీఆర్‌తో పాటు ఇంకా పెద్దవాళ్లు తెలుసునని మీ స్థలం మీకు దక్కేలా చేస్తానని సీతాఫల్‌మండికి చెందిన సిర రాజుగుప్తా నమ్మబలికాడు. దీంతో జవహర్‌నగర్‌కు చెందిన కన్నెమైన నర్సింహతో పాటు పలువురు బాధితులు అతడికి రూ.20 లక్షలకు డీల్ మాట్లాడుకుని అందులో రూ.5లక్షల చెక్కుతో పాటు రూ.8 లక్షల నగదును నర్సింహ పంజగుట్ట పరిధిలో సిర రాజుగుప్తాకు అందించాడు. ఆ తర్వాత రోజులు గడిచినా మార్కెట్ పనులు మాత్రం ఆగలేదు. వారి స్థలంలో పూర్తిస్థాయిలో కూరగాయల షెడ్డులను వేయడంతో విషయం తెలుసుకున్న బాధితులు రాజుగుప్తాను అడిగానా పట్టించుకోకుండా తిరుగుతున్నాడు. దీంతో ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని పలుమార్లు అతడిని అడిగినా పట్టించుకోకపోవడంతో రెండు నెలల క్రితం పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో రాజుపై బాధితుడు నర్సింహ ఫిర్యాదు చేశాడు.

కేసు వాపస్ తీసుకోవాలంటూ ఒత్తిడి..! భూమిని కాపాడుతానని చెప్పి రూ.13 లక్షలు తీసుకున్న రాజుగుప్తా తిరిగి బాధితులకు ఇవ్వకపోవడంతో పంజగుట్ట పోలీస్‌స్టేషన్‌లో 2022 అక్టోబర్ 15న బాధితుడు నర్సింహ ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు నిందితుడిపై చీటింగ్ కేసు నమోదు చేశారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఐ బాధితుడిని పలిచి ఇరువురికి రాజీ కుదుర్చే ప్రయత్నం చేశాడని, తీసుకున్న డబ్బులు ఇవ్వడానికి మరో 3 మాసాలు సమయం కావాలని రాజుగుప్తా కోరడంతో ఫిర్యాదుదారు నర్సింహను అందుకు ఒప్పుకోవాలని ఒత్తిడి చేశారని బాధితుడు వాపోయాడు. ఈ విషయంలో ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.